# అనివార్యం

మళ్లీ మా అబ్బాయితో పేచీ వచ్చింది. వాడితో నాకు పేచీరావడం ఈమధ్య మాయింట్లో ఒక మామూలు తతంగమై పోయింది.

వంటింట్లో వాడు తల్లితో చెబుతుంటాగా విన్నాను. "ఇన్‌స్పెక్షన్ ప్రోగ్రాం జరిగిందమ్మా! కడపకు వెళ్లాలి. ఒకటి రెండు రోజులుండాల్సి వస్తుంది...." ఇక కొద్ది క్షణాలు ఆగి వాడు మళ్ళీ కొనసాగించాడు. "ఇప్పుడే చెప్పేస్తున్నానమ్మా! సుందరరామయ్య గారింట్లో మాత్రం దిగదలుచుకోలేదు...."

పాతికేళ్ళు వచ్చిరాని కుర్రకుంకకే యింత పట్టుదలైతే నాకు మాత్రం ఆనాటి హాత ముండక పోతుందా? మా చెవిలికి రాగానే నేనన్నాను-అవడమేమిటి? బిగ్గరగా అరిచే వుంటాను.

"మన కుటుంబంలో ఎవరైననరే, కడపకు వెళ్ళడమంటూ జరిగితే సుందరరామయ్యగారి యింట్లోనే దిగాలి. అందుకు భిన్నంగా జరగడానికి వీల్లేదు. కాబట్టే, నేనొక మాట అడుగుతాను. సుందరరామయ్యంటే ఎవరని మీ ఊహ? ఆయన నా చిన్ననాటి స్నేహితుడు. నాపట్ల ఎంతో గౌరవాభిమానాలు కలవాడు. ఆయన భార్య మాత్రం? రక్తబంధువులకన్నా ఎక్కువగా ఆమె మనకు ఉపచారాలు చేస్తుంది. వాళ్ళ మర్యాద, వాళ్ళ మన్నన, వాళ్ళ ఫలహారం మరెవరి కొస్తుంది?

"ఏమిటో బాబూ! మీ పంతాల మధ్య నేను నలిగిపోతున్నాను. వాడు ఎద్దంటే మీరు తెద్దెమంటారు. వాడిబుద్ధి వాడికొచ్చిందిగదా అని మీరూరుకోరు. ఇంకా పదేళ్ళ కుర్రాడిలాగా మీ చెప్పుచేతల్లో వుండాలంటారు. వాడికంటూ కొన్ని స్వంత అభిప్రాయాలుంటాయిమరి! ఒక్కొక్కప్పుడవి మంచివేకావచ్చు. మొన్నటికి మొన్న ఆ తిమ్మాపురం సందర్భంలో ఏం జరిగింది? వాడిమాటే వినివుంటే మనం పడరానిపాట్లు పడివుండే వాళ్ళమేకాము, నాకెందుకులే బాబూ! ఉన్నమాటంటే మీకు ఉలుకెక్కువ...."

ఇదండీ వరస! అంతకూ, యింతకూ ఈ తల్లి ఆకొడుకును వెనకేసుకరావడం గూడా పరిపాటై పోయింది. అప్పటికి వాడు బుద్ధిలో పెద్ద బృహస్పతి అయినట్టు!

అదేమంటే "ఆ తిమ్మాపురం పెళ్ళి సంగతే చూడండి!" అంటుంది.

బుద్ధిలేకపోతేసరి! అందులో చూడ్డానికేముంది? అసలేం జరిగిందో వినండి!

తిమ్మాపురం నుంచీ పెళ్ళి పత్రిక రాగానే నాకు ఏనుగెక్కినంత సంబరమై పోయింది. కానీ కొన్ని అర్జంటు వ్యవహారాలవల్ల అప్పుడది నాకు యిల్లు కదలడానికి వీల్లేని పరిస్థితి, అందుకని నేను మా వాడికి చిలకకు చెప్పినట్టుగా చెప్పిచూచాను....

"ఒరే సూరిబాబూ! ఆకుటుంబంతో నాకున్న అనుబంధం నీకు తెలియదు. నా చిన్నతనంలో బడికి సెలవు లొచ్చినప్పుడల్లా నేను మామేనత్తగారి వూళ్ళోనుండేవాడివి. మామేనత్త కొడుకు శివానందంతో కలిసి నేనా ప్రాంతంలో ఎక్కని కొండ లేదు. ఈతగొట్టని చెరువులేదు. తిరగని మామిడితోపులేదు. ఇప్పుడా శివానందం కుమారుడు కామేశానికి పెళ్ళి, నువ్వుగనక వెళ్లావంటే మా మేనత్త సంబరపడిపోతుంది. "వీడేనమ్మా మారాజశేఖరం కొడుకు, చూచారా, ఎంత పెద్దవాడై పోయాడో" అంటూ పదిమందితో చెప్పుకుని మురిసి పోతుంది. నేను నాజీవితంలో కొన్ని వందల పెళ్ళిళ్ళకు వెళ్ళి వుంటాను. ఇంకా ఎన్నింటికని వెళ్ళగలను? మీరు ఒక్కొక్కటిగా మా పనుల్ని బదలాయించుకోవాలి. కొన్ని కొన్ని కార్యభారాల నుంచీ మాకు విముక్తి కల్పించాలి. అందుకే చెబుతున్నాను ఈ పెళ్ళికి నువ్వు తప్పకుండా వెళ్లాలి"

విన్నంత సేపూ సావధానంగానే విన్నాడు సూరిబాబు. కానీ తీరా విన్న తర్వాత "నాన్నా! ఆమాట మాత్రం నాతో చెప్పకండి! ఆపని నావల్లకాదు" అంటూ మొండికెత్తి కూచున్నాడు.

నాకు ఒళ్ళు మండింది. "కాదురా బాబూ! నేను నిన్నేమీ అడవికి వెళ్ళి కట్టెలు తెమ్మనడంలేదు. హాయిగా పెళ్లికి వెళ్ళి రమ్మంటున్నాను. ఇదే మా చిన్నతనంలో అయితేనా! పెళ్ళి జరుగుతోందంటే మా ఆనందానికి పట్టపగ్గాలుండేవికాదు. ఛీఛీ: ఏంపాడు రోజులొచ్చాయిరా? మనిషికీ మనిషికీ మధ్య అభిమానాలే లేకుండాపోయాయే: బంధుప్రేమ అన్న మాటకే అర్థం లేకపోయిందే? అబ్బే. అదేం కుదరదురా సూరిబాబూ! నువ్వు తిమ్మాపురం పెళ్ళికి తప్పకుండా వెళ్లాల్సిందే"నన్నాను.


నా అజ్ఞానానికి జాలిపడి పోతున్నట్టుగా సూరిబాబు నావైపు చూడసాగాడు-"నాన్నా! తిమ్మాపురం పెళ్ళికి వెళ్ళడంలో ఏదో హాయివుందని మీరయితే అనుకుంటున్నారు. నాపాలిటికంతకన్నా అడివికి వెళ్ళడమే నయం! పాకాలలో రైలు మారాలి.

మధురాంతకం రాజారాం

ముక్తాపురంలో ఎక్స్‌ప్రెస్ ఆగదు. చ్చి
నట్టు ప్యాసింజర్‌లోనే వెళ్లాలి. దాని న్నా
ఎద్దుబండినయం! ఏవేళప్పుడు ము పు
రంలో దిగాల్సి వస్తుందో తెలియదు. రా
అప్పుడు బస్సు లందకపోతే కాలికి బు
క్కొట్టుకుంటూ మూడుమైళ్ళు నడిచే వె లి.



అయినా పెళ్ళున్న తర్వాత రాకపోకలకు బాగా సదుపాయమున్న ఊళ్ళో ఏ కళ్యాణ మండపంలోనో, సత్రంలోనో జరుపుకోడం పదిమందికీ వీలుగా వుంటుంది. పల్లెల్లో పెట్టుకుంటారా ఎవరైనా! పెట్టేబేడాఎక్కడ పెట్టుకోవాలని! బట్టలెక్కడ మార్చుకోవా




లని! స్నానాలెక్కడ చేయాలని? లేదం[...] ఆదిగో వెళ్ళేవారి విడిది అని ఓ [...] చూపిస్తారు. అక్కడ అమ్మలక్కలు, [...] పిచూ, ముసలీ ముతకా అంతా ఒకటే [...] బిజి వ్యవహారం! నవ్వులూ, ఏడుపు[...], అరపులూ, ఆర్భాటాలు - అదేదో ప[...] జరిగినంత హంగామా! ప్రశాంత[...] కూచోనివ్వరు. పదినిమిషాలు నిద్ర[...] నివ్వరు- మీరెన్నయినా చెప్పండి. తిమ్మా[...]పురం పెళ్లికి మాత్రం నేను వెళ్ళనం[...] వెళ్ళను...." అంటూ భీష్మించు కున్నా[...]. అంతటితో వూరుకున్నాడా? "అప్పటి[...]కి నేనేదో ప్రదర్శన వస్తువైనట్టు అం[...] నన్నుచూపించి రాజశేఖరంగారి అబ్బా[...] అని చెప్పుకోడమేమిటమ్మా! అలాంటి [...] చయాలు నాకిష్టంగావు. అంతగా త[...] దనుకుంటే నువ్వూ, నాన్నా వెళ్ళిరండి" అనివాడు లోపలికివెళ్ళి వాళ్ళమ్మతో చె[...] కోడం గూడా నాకు వినిపించింది.

సరే, యింక చెప్పేదేముంది? అర్జం[...] వ్యవహారాలన్నింటికీ వాయిదా వేసి, పెళ్లి కి నేనే బయల్దేరాను, పతీసమేతంగా. అఖిలే[...] హంసపాదు పొడచూపిందిగదా! ఆ ప్రభా[...] ప్రయాణమంతటా కానవచ్చింది. బయ[...] వలసిన తిరుపతి స్టేషన్నుంచే మాతిప్పలు ప్రారంభం! కొండపైన బ్రహ్మోత్సవా[...] జరుగుతున్నాయి. గనుక టిక్కెట్లు దొరక డమే గగనమై పోయింది. బండిలో కూచు న్నాక, ఇంజను ట్రబులువల్ల [...]యిను రెండుగంటలు లేటని తేలింది. చాల[...]నానికి చంద్రగిరిలో క్రాసింగొచ్చిపడి, ను[...] ఒక గంట బడిగాపులు, ఇంతజేసీ పాకాల చేరు కునేసరికి, ధర్మవరం బండి ఎ[...]డో వెళ్ళిపోయింది. ఆరాత్రికింక స్టేషన్లోనే మజిలీ! సూరిబాబు ఏ ముహూర్తాన అ[...]డో గానీ మరునాటి మధ్యాహ్నం ముక్తాపురంలో దిగేసరికి బస్సులు గూడాలేవు. ఓ ట్రాక్టరు వెనుక ట్రాలీలో కూర్చుని గతుకుల రోడ్డు పైన తిమ్మాపురం చేరుకునేటప్పటికి ఒళ్ళు గుల్లయిపోయింది. పోనీ వ్రతం చెడిందే అనుకో ఫలమైనాదక్కిందా అంటే అ[...]లేదు. పనుల తొందరవల్ల ఆ మరునాటి ఉదయం లగ్నం పూర్తి కాగానే, ముహూర్త భోజ నాలైనా లేకుండా తిరుగు దారి పట్టవలసి వచ్చింది. ఇల్లు చేరుకునే సరికి యుద్ధ రంగంలో నుంచీ బ్రతికి బయటపడ్డ క్షత గాత్రులొకటి గాదు, మేమొకటి గాదు!


"నేనప్పుడే వద్దన్నాను. నా మాటెవరు వినిపించుకుంటారు?" ప్రత్యేకంగా ఒకరిని సంబోధించినట్టు గాకుండా, మా అబ్బాయి తన ప్రబోధాన్ని గాలికే వినిపించాడు!

మావాడి పట్ల నాకు పీకలదాకా కోపం వచ్చింది. అయినా అప్పటికి దిగమ్రింగు కున్నాను. వెళ్ళవలసిన చోట్లకు వెళ్ళ కుండా, కలుసుకోవలసినవాళ్ళను కలుసుకో కుండా మనిషి తన చుట్టూ తాను గిరిగీసు కోడమంటే నాకు నచ్చదు. ఈ సారి అవ సరం వచ్చినప్పుడు, యిందును గురించి వాడికి బాగా బుర్రకెక్కేట్టు చెప్పాలని మాత్రం అనుకున్నాను.

ఆ అవసరం కూడా రానే వచ్చింది. రేపోమాపో సూరిబాబు బయల్దేరబోతున్నా డనగా, కడపలో దిగవలసిన చోటుగురించి నేను మళ్ళీ ఒకసారి వాడితో కచ్చితంగా చెప్పేశాను.

మావాడీసారి నావైపు అయోమయంగా చూశాడు— "కాదులెండి నాన్నా! మీరు కడపకు వెళ్తే సుందరరామయ్యగారింట్లో దిగుతారు. కర్నూలు వెళ్తే కృష్ణమూర్తి గారింట్లో మకాం పెడతారు. అనంతపురం లోనైతే నారాయణప్పగారి యిల్లెక్కడో వెదుక్కుంటారు. విజయవాడలోనైతే ఒక ఎక్స్, రా జ మం డ్రి లోనైతే ఒక వై. హైదరాబాదులోనైతే ఒక జడ్. మరైతే మీరు వెళ్తున్నారు గదా అని నేను గూడా పనిగట్టుకుని వాళ్ళ ఇళ్ళకు వెళ్ళడం ఏం బాగుంటుంది? తిథి నియమం లేకుండా వెళ్ళే వాళ్ళని "అతిథి" అనేవాళ్ళటపూర్వం. ఇప్పుడు పిలుపు లేకుండా వెళ్ళి కూర్చున్న "గెస్టు"ను, "మోస్టు"గా వ్యవహరించడం నాకు తెలుసు. కడపలో నా ఏర్పాట్లేవో నేను చూసుకోగలను. నా మూలంగా ఎవ రికీ బాదరబందీ వద్దు!"

మా వాడింత ప క డ్బం దీ గా తన వాదాన్ని రూపొందించుకునేసరికి నేనుకాస్తా మెత్తబడక తప్పలేదు:— "నేనేదో చేయరాని పని చేయమంటున్నట్టు నువ్వు భావిస్తే ఎలాగురా సూరిబాబూ! క్షేత్రానికి వెళ్ళి తీర్థంలో మునగకుండా రావడం ఎక్కడైనా వుంటుందా? కడపలో సుందర రామయ్యగారిల్లు మనకలాంటిది. ఇంత దూరం వెళ్ళిన తర్వాత నువ్వు వాళ్ళ



ఇంటికి వెళ్ళకుండా వచ్చేశావని తెలి ఆయన ఏమనుకుంటాడు? మళ్ళీఎప్పుడై కలుసుకుంటే నిలదీసి అడగడూ? ఏమి నబ్బా! ఈ దారి మంచిదని చెప్పగల చేయి పట్టుకుని నడిపించగలమా? న నీఇష్టం. వెళ్తే వెళ్ళు లేకుంటే మానుకో..

కొంచానికి కొంచెం జ్ఞానోదయ కలిగినట్టుంది, "సరేనాన్నా! అలాగేవెళ్తాను అన్నాడు సూరిబాబు. కానీ దేషరతు లొంగిపోవడం ఇష్టంలేనట్టు, కొంతసే తటపటాయించిన తర్వాత మళ్ళీ ప్రార భించాడు— "కానీ అలా వెళ్ళడం వ ఎదురయ్యే సున్నితమైన సమస్యల్ని మీ గుర్తించడంలేదు. సుందరరామయ్యగారి మీరంటే అభిమానం వుండొచ్చు. ఆయ భార్యగూడా మీరు వెళ్ళినప్పుడల్లా ఎంత ఆప్యాయంగా వండి వడ్డించవచ్చు. వాళ వాళ్ళ పిల్లలు గూడా చిరకాల పరిచయ వల్ల మిమ్మల్ని "మామయ్యా" అని పి వొచ్చు. కానీ మిమ్మల్ని గౌరవించినట్టే వాళ్ళు మన కుటుంబ సభ్యులనందరి మన్నించాలని ఏముంది? నేను వాళ్ళిం హాల్లో కూర్చుని వుంటాననుకోండి! ఈద చ్చిన అమ్మాయిలు అరమరికలు లేకుండ వీధిలోకి, యింట్లోకి తిరగగలరా? నే యినా పర్మిషన్ లేకుండా "బాత్‌రూం వైపు వెళ్ళగలనా? స్నానానికి వేడినీళ్ళు రెడీ! కాఫీ తయార్! భోజనం సిద్ధం! మంచం గురించి, పరుపు గురించి గూడా కంప్లయింటు వుండదు. కానీ ఎంతయినా మొదటి తరగతి జైలుశిక్షే గదా! పరాయి యింట్లో స్వేచ్ఛ ఎక్కడుంటుంది? ఇం తెందుకు, నేనొక మాటడుగుతాను. మీరు వెళ్ళినప్పుడల్లా సుందరరామయ్యగారింట్లో బసచేస్తారు గదా! ఆయన మనింటికి ఎన్ని సార్లు వచ్చారో చెప్పండి చూద్దాం!"

ఎవరికైనా కలగాల్సిన సందేహమే! వేరే స్వంతపని ఏదీలేకపోయినా, కేవలం క్షేత్రా టన నెపంతోనైనా రావలసిన వూరుగదా తిరుపతి! మరైతే గడచిన పాతికేళ్ళలోనూ సుందరరామయ్య ఒక్కసారైనా మాపూరు రాలేదంటే నమ్మడం ఎలా సాధ్యం?

నాసందేహంలో నేను కొట్టుమిట్టాడు తుండగానే సూరిబాబు కడపకు వెళ్ళొచ్చేవాడు వచ్చినవాడు ప్రయాణ విశేషాలయితే పూస గుచ్చినట్టుగా నాచెవిలో వేశాడు. ఎంతసేపు వేచిచూచినా సుందరరామయ్యగారి ప్రసక్తి మాత్రం వాడి ప్రసంగంలో రాలేదు.

కారణమేమిటో అడిగి తెలుసుకుందా మంటే, ఎందుకో మనస్కరించడంలేదు. మనసుమాత్రం ఏదో అపశ్రుతిని శంకిస్తూ వుండిపోయింది.

అందుకు తగ్గట్టు వుండివుండీ ఒక్క-సారిగా ప్రేలిపోయాడు సూరిబాబు. "నాన్నా! నేను నా జీవితంలో తెలిసిచేసిన పొరబాటు ఒక్కటే! అదేమిటంటే మీరు చెప్పినట్టు సుందరరామయ్యగారింటికి వెళ్ళడం! .... తలకొట్టేసినట్టయిపోయిందనుకోండి!"

"ఎందుకురా? ఏంజరిగింది?" అన్నాను దిగాలుపడిపోయి.


"అసలింతకూ మీకు మీ సుందర రామయ్యగారి అమ్మాయి ఈవూరి పాలి టెక్నిక్‌లో చదువుతోందని తెలుసా?"

"తెలియదే!" తెల్లబోతూ నేనన్నాను.

"ఎందుకు తెలుస్తుందిలెండి! ఆమెను పాలిటెక్నిక్‌లో చేర్పించడంకోసం రెండు నెలలక్రితం సుందరరామయ్యగారు ఈవూ రొచ్చారు. ఒకటిరెండు రోజులుండేవుంటారు కానీ మన యింటివైపు తిరిగి చూడడానికి మాత్రం వీల్లేకపోయిందట! అదేమంటే వ్యవధి లేకపోయిందంటాడు. లేనిది వ్యవధి అని నేననుకోను. రావాలన్న ఆసక్తి వుండి వుండదు. రాకపోతేపోయాడుగానీ, అందు వల్ల ఆయన మనకొక గుణపాఠం నేర్పిం చాడు. ఆ పాఠాన్ని నేర్చుకోవడంగానీ, నేర్చుకోకపోవడంగానీ మన వివేకంపైన ఆధారపడి వుంటుంది...."

వంచిన తలను పైకెత్తకుండా నేను వాలుకుర్చీలో సోలిపోయాను. మనిషికీ మని షికీ మధ్య నెలకొనే అనుబంధాలనుగురించి యింతకాలం తర్వాత నేను పునరాలోచన చేసుకోవలసిన ఆవశ్యకత ఏర్పడింది. అవ కాశ మున్నప్పటికీ మన యింటికిరాని ఒక వ్యక్తి, తన యింటికి మనం వెళ్ళాలని మాత్రం ఎందుకాశిస్తాడు? ఎందరిపాలిటికి నేను అనుకోని అతిథిగా దాపురించానో?

ఇంతకూ యిప్పుడొక సుందరరామ య్యను గురించి మాత్రం తెలిసింది. కృష్ణ మూర్తి, నారాయణప్ప, జగన్నాథం, సత్య నారాయణ, ముకుందరావు యింకా అలాంటి బంధుమిత్రుల మాటేమిటి? వాళ్ళయినా మా వూరికి రాకుండానేవున్నారా? వచ్చేవుంటారు. మాయింటి ఆచూకీ అయినా ఆరా తీయ కుండా వెళ్ళిపోతున్నారంటే, వచ్చినవాళ్ళు




ఎక్కడ దిగుతున్నారనుకోవాలి?

"అదంతేలెండి నాన్నా!" మా సూరిబా కొనసాగించాడు— "బంధువులుగా, మి ఉగా ఒకరింటికికొకరు వెళ్లి మొగమాటపె ఆతిథ్యాలు పుచ్చుకునే సాంప్రదాయాని కాలదోషం పట్టింది. స్వపర భేదంలేకుం అందర్నీ ఒకేవిధంగా అలరించే బం గృహాలు యిప్పుడు వేలేవున్నాయి. వెళ్తా బసచేస్తాం. ఊళ్లో మనపనేదో చూస కుంటాం. అంతగా ఎవరినైనా చూడద కుంటే మనం వచ్చినట్టుగా కబురుపెడ . వాళ్ళలంచికో, సప్పరుకో, లేదా టిఫిన కో రమ్మంటారు. అరగంట ముందుగావె , వాళ్ళు పెట్టింది తిని, మర్యాదకో ం యింకొక అరగంటసేపు అక్కడు డి వచ్చేస్తాం. పెళ్లిళ్ళకు వెళ్లినాఅంతే! స సూత్రధారణ సమయానికి వెళ్ళడమేమో, ఆపని పూర్తయ్యేదాకా వుండి ఒక విస్తరి ఖాళీ చెయ్యడమేమో, తిరిగి వచ్చేయడమేమో! అంతే సంగతులు.... ముందుగా జాబు వ్రాయాలవిలేదు. అడ్రసు చేతబట్టుకుని సందుగొందులన్నీ సర్వే చేయవలసిన పనిలేదు. స్టేషనులోదిగి ఏ రిక్షావాలా నడిగినా చక్కా అక్కడికే తీసుకెళ్తాడు. మనకంటూ ఒక గది. అది మన ప్రత్యేక ప్రపంచం. అక్కడంతా మనం కోరినట్టే జరుగుతుంది. కాఫీ, భోజనం, పళ్ళు, ఫలహారం- ఏదైనాసరే నేరుగా గదిలోకే వచ్చేస్తుంది. ఉదయం ఎనిమిదింటిదాకా నిద్రపోయినా అడిగే వాళ్లుండరు. రాత్రి ఒంటిగంటకు తిరిగివెళ్లినా ముఖం ముడుచుకోరు. ఒకపూట వుండి ఖాళీ చేయాలన్నా అడ్డు తగలరు. పదిరోజులుండి పోవాలన్నా అభ్యంతర చెప్పరు. ఎంత హాయి! ఎంత ఆనందం! ఎంత స్వేచ్ఛ!"

నేను కూడా చాలాసేపు ఆలోచించి చూచాను. ఆలోచించినకొద్దీ మావాడి ప్రతిపాదన నాకు నచ్చింది. చాలా కాలంగా చేస్తున్నాం గనక, యింకా యింకా అలాగే పొరబాట్లు చేయవలసిన అగత్యంలేదు. పసివాడు చెప్పినంత మాత్రాన ఒక సత్యం అసత్యమున్నూ అయిపోదు. మానవ సమాజం నాటికి నేటికీ ఒకే విధంగా వుందా? లేదు. ఉండదు. మార్పు అనివార్యం. దానికెవరైనా తల వొగ్గ వలసిందే!

ఉన్నట్టుండి నాకో విషయం విజ్ఞప్తికి వచ్చింది.

"ఇదిగో సూరిబాబూ! ఒక హైకోర్టు లాయరుతో సంప్రదించడం కోసం నేను వచ్చేనెల హైదరాబాదు వెళ్ళవలసివుంది. సిటీ డైరక్టరీ ఎక్కడో వుండాలి. వెదికి పెట్టు. నేను "వెంకటాద్రికి" వెళతాను గనుక, కాచిగూడా స్టేషనుకు దగ్గరగా ఒక మంచి బంధు గృహ మే దో చూ డు" అన్నాను.

❋

